https://vijayamdaily.com

# విజయం

• అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 08

గురువారం / ఏప్రిల్ 06 / 2023

https://vijayamdaily.com



- నచ్చిన మందు కావాలంటే బెల్ట్ షాపులకి పోవాల్సిందే
- అధిక ధరలకు విక్రయాలు
- రూ.15 నుంచి రూ.20 అధనంగా వసూళ్లు చేస్తున్న మద్యం దుకాణదారులు
- వీధివీధిన బెల్ట్ షాపులు
- వైన్స్ షాపులున్నఊళ్లో పదికి పైగా బెల్ట్ షాపులు దర్శనం
- తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలంలో ఆప్కారి పోలీసుల నిఘా సంగతేంటి..?
- అనధికారికంగా అధికారులే బెల్ట్ షాపుల ప్రోత్సాహం.
- విచ్చలవిడిగా మద్యం విక్రయాలపై ప్రజాప్రతినిధుల ఫైర్

## పాలేరులో..

### వైన్స్ షాపుల్లో నో స్టాక్..
### బెల్ట్ షాపుల్లో ఫుల్ స్టాక్

# మద్యం దందా..



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం జిల్లా, పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో మద్యం అక్రమ వ్యాపారం మూడు బీర్లు.. ఆరు కోటర్లు అన్న చందాగా సాగుతోంది. ప్రజలకు ఎంఆర్పీ ధరలకే మద్యాన్ని విక్రయించేందుకు, ప్రజలందరికి వైన్స్ అందుబాటులో ఉండేందుకు గాను నియోజకవర్గాల్లోని పలు మండలంలోని పలు గ్రామాల్లో మద్యం దుకాణాలను మంజూరు చేయగా, వైన్స్ యజమానులు మాత్రం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి మద్యంను అక్రమంగా బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. తాగేందుకు కావాల్సిన మందు వైన్స్ లో లేకుండా చేసి, అక్కడ నోస్టాక్ అంటూ చేతులు దులుపుకునే వైన్స్ యజమానులు, అదే మందును బెల్ట్ షాపులకు విక్రయిస్తున్నారు. అత్యధిక ధరలకు విక్రయిస్తూ ప్రభుత్వ 2లో..



## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు

- పరీక్ష పేపర్ లీకేజీ లో బీజేపీ, బీఆర్ఎస్ నేతల ప్రమేయం ఉంది
- సీఎం కేసీఆర్ తక్షణమే రాజీనామా చేయాలి 4లో..
- కూసుమంచిలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

కూసుమంచి, ఏప్రిల్ 5(విజయం న్యూస్):

బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతున్నారని కాంగ్రెస్ కూసుమంచి మండల నాయకులు విమ్మర్శించారు. కూసుమంచి మండల కేంద్రంలో ఎన్.ఎస్.యూ.ఐ, యువజన కాంగ్రెస్, ఎస్సీ సెల్ కూసుమంచి మండల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూసుమంచి మండల కేంద్రంలోని రహదారి పై దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. పరీక్ష పేపర్ లీకులపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు, జైల్లో పెట్టడం ఏంటని ప్రశ్నించారు. లీకేజీలపై సమగ్ర విచారణ జరిపించాలని, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్ల ప్రశ్నాపత్రాల లీకేజీలు కొనసాగుతున్నాయని యువజన కాంగ్రెస్, ఎన్.ఎస్. యూఐ కూసుమంచి మండల

### అన్నింటా తెలంగాణ పట్ల

# కేంద్రం వివక్షే

### ప్రజలు గమనిస్తున్నారు...కేంద్రానికి బుద్ధి చెప్పడం ఖాయం

- అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటులోనూ మళ్ళీ అదే తంతు
- తెలంగాణా అభివృద్ధిని అడ్డుకుంటోన్న కేంద్రం
- కేంద్రం తీరు పట్ల నామ ఆసహనం
- కేంద్రంపై టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు మండిపాటు

2లో..



**న్యూఢిల్లీ/ ఖమ్మం, ఏప్రిల్ 5 (విజయం న్యూస్):**

అన్నింటా కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్షతతో తెలంగాణా అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటోందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మండిపడ్డారు. అన్ని రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఎందుకు చూడడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. కొత్తగా దేశంలో అణు రియాక్టర్లు నెలకొల్పే విషయంలో కూడా కేంద్రం తెలంగాణ పట్ల మళ్ళీ కుట్ర పూరితంగా వ్యవహరించిందని ధ్వజమెత్తారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలా అభివృద్ధికి అడ్డు తగులుతున్నారని నామ అన్నారు. లోక్ సభలో అణు రియాక్టర్లు గురించి కేంద్రాన్ని వివరాలు కోరితే బుధవారం

# 'పాలేరు'లో మద్యం దందా..?

**మొదటి పేజీ తరువాయి..**

నిబంధనలను అతిక్రమిస్తున్నారు.. అందినకాడికి దుంకుంటూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారు.. ఇంత జరుగుతున్నప్పటికి నివారించాల్సిన అధికారులు ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది.. ప్రతి షాపులను నిర్వహిస్తున్నారు. దీంతో యువత పెడదోవ పడుతున్నట్లుగా కనిపిస్తోంది.

### - రూ.20 అధనంగా వసూళ్లు

తెలంగాణ ప్రభుత్వం మద్యం పాలసీలో భాగంగా ఇతరులకు ఎవరికి అమ్మిన వైన్స్ పై ఎంఆర్పీ ధరలకు మాత్రమే అమ్మాలని ఆదేశించింది. దీంతో దుకాణయజమానులు అవకాశం ఉంది. దీంతో వైన్స్ యజమానులు కావాలనే బెల్ట్ షాపులను గ్రామాల్లో ప్రోత్సహిస్తున్నారు. ఇదేందని అడిగే నాథుడే కరువైయ్యారు. దీంతో వ్యాపారుల ఆగడాలు మితిమీరిపోయాయి.

### - ప్రజలకంటే మద్యం అమ్మకాలే ప్రాధాన్యత



ఏడాది ఇదే తంతు కనిపిస్తున్నప్పటికి నామమాత్రపు తనిఖీలు కూడా కనిపించడం లేదు.. ఇష్టానుసారంగా వ్యాపారులతో అధికారులు, ఉద్యోగులు కుమ్మక్కైయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఈ అంశంపై స్వయంగా అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఆందోళన చేసే పరిస్థితి ఏర్పడింది. తిరుమలాయపాలెం మండల పరిషత్ సమావేశంలో ప్రజాప్రతినిధులు పోడియం వద్దకు వెళ్లి సభను అడ్డుకున్నారు. బెల్ట్ షాపుల సంగతేంటని సంబంధిత అధికారులను ప్రజాప్రతినిధులను ప్రశ్నించిన పరిస్థితి తిరుమలాయపాలెం మండలంలో చోటు చేసుకుంది.

### - అడుగడుగు బెల్ట్ షాపులే

తెలంగాణ ప్రభుత్వం మద్యం దుకాణాల కేటాయించే విషయం టెండర్లు ఇచ్చే సమయంలోనే ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఎంఆర్పీధరలకు మద్యం ధరలను విక్రయించాలి, సకాలంలో మద్యం ధరలను మూసివేయాలి, ఉదయం 10గంటల నిం రాత్రి 9గంటల వరకు వైన్స్ షాపులను తెరిచి ఉంచే విధంగా, ఆ తరువాత కచ్చితంగా మూసి వేయాలని ఆదేశించింది. అంతే కాకుండా మద్యం షాపుల నుంచి బెల్ట్ షాపులకు మద్యం విక్రయించరావోద్దని తెల్చిచెప్పింది.. కానీ అటు అధికారులను, ఇటుప్రజలను వైన్స్ యజమానులు తప్పుదోవ పట్టిస్తున్నారు. అర్థరాత్రుల పాటు వైన్స్ విక్రయాలు చేయడంతో పాటు బెల్ట్ షాపులను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులే ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. బెల్ట్ షాపులకు ప్రభుత్వం ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. కానీ ఊరు నిండా ఎక్కడ చూసిన బెల్ట్ షాపులే కనిపిస్తున్నాయి. కిరాణం దుకాణంలో, హెూటళ్లలో, రోడ్డు వారిగా ఏర్పాటు చేసిన హెూటళ్లలో, చిన్నచిన్న బడ్డికోట్లలో, నివాస కుటుంబాలు ఉండే స్థలాల్లో, పవిత్రమైన ఆలయాల వద్ద, పాఠశాలల వద్ద, ఎదురుగా బెల్ట్ షాపులు



ఎంఆర్ఎఫ్‌కి తగిన ధరలకు విక్రయాలు చేయాల్సి

## రోజువారి కూలీల టార్గెట్

కూలి పనికి పోతే గాని పూట గడవని, సామాన్యులకు టార్గెట్ గా బెల్ట్ షాప్ దుకాణాల దందా కొనసాగుతుంది. బెల్ట్ షాపుల వల్ల సామాన్యులు ఆర్థికంగా నష్టపోయి వారి సంసారాలను నాశనం చేసుకుంటున్నారు రోజంతా కష్టపడితే వచ్చిన డబ్బులతో సగానికి పైకి మద్యానికి ఖర్చు పెడుతున్నారు. ఉదయం నుంచి బెల్ట్ షాపులు తెరిచి ఉండడంతో కూలికి వెళ్లే వేళలోనే మద్యం సేవిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా..? బెల్ట్ షాపులకు, వాటిని విక్రయించేందుకు బెల్ట్ షాపులకు ధరలు పెంచి విక్రయిస్తున్నారా ..? చూడాల్సి ఉంది.

ఉంటుంది. కానీ గ్రామాల్లో బెల్ట్ షాపుల్లో పుట్టగొడుగుల్లా దర్శనమిస్తున్నాయి. ఎక్కడ చూసిన బెల్ట్ షాపులే కనిపిస్తున్నాయి. అంతే కాకుండా ప్రతి మందు బాటిల్ ను బెల్ట్ షాపులకు ఎంఆర్పీ కాకుండా అధిక ధరలకు విక్రయాస్తున్నారు. వైన్స్ షాపుల వద్ద కావాల్సిన మందుకు ఎంఆర్పీ ధరలకు విక్రయిస్తున్న వైన్స్ దుకాణదారులు, అదే వైన్స్ నుంచి బెల్ట్ షాపులకు పంపించే మందుకు మాత్రం రూ.15 నుంచి రూ.20 రూపాయలను అక్రమంగా వసూళ్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో కేవలం మనం రూ.15 మాత్రమే అనుకుంటాం. కానీ ఒక్కొక్క బాటిల్ నెలకు రూ.15 నుంచి రూ.20 వసూళ్లు చేస్తే కోట్ల రూపాయల ఆధాయం లభించే



**ప్రాధాన్యత**

వినియోగదారుడు ఏమైతే ఏంటి, తమ మామూళ్ళతో తమకు కిక్కు ఎక్కుతుందని ఆలోచన ధ్యేయంగా అధికారులు వ్యవహరిస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు సామాన్యుని జేబు చిల్లు పడటం ద్వారా అధికారులకు ప్రభుత్వానికి వస్తున్న తలంపుపై ఎవరికి పట్టింపు లేదనేది ప్రధాన వాదన ఎందుకంటే దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి ఇదే ప్రధాన కోరిక తిరుమలాయపాలెం మండల పరిధిలో నడిపిస్తున్న బెల్టు దుకాణాల యజమానుల తీరును ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. మద్యం వ్యాపారులు వ్యూహాత్మకంగా విచ్చలవిడిగా బెల్ట్ షాపులను కొనసాగిస్తూ వేల రూపాయలు గడిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి లైసెన్స్ పొందిన

## అరికట్టాల్సిన అధికారులే అతుక్కుపోతున్నారని విమర్శలు

**తిరుమలాయపాలెం మండల పరిధిలోని గ్రామాలలో సుమారుగా 700 పైగా, నేలకొండపల్లి మండలంలో 80కిపైగా, ఖమ్మం రూరల్ మండలంలో 50కిపైగా బెల్ట్ దుకాణాల్లో మద్యం ఏరులై పారుతుంది. పచ్చటి సంసారాల్లో బెల్టు దుకాణాల అమ్మకాలు నిప్పులు పోస్తున్నాయి. విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతున్న ఇటు ఆబ్కారి పోలీసులు గాని, సివిల్ పోలీసులు గాని పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. బెల్ట్ షాపులను పట్టించుకోవాల్సిన యంత్రాంగం కేవలం మామూలకే పరిమితమయ్యాయరని, దీంతో బెల్ట్ షాపులు రోజుకొకటి చొప్పున పుట్టగొడుగుల వెలుస్తున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.**

వ్యాపారులు మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తున్నప్పటికీ బెల్ట్ షాపుల వ్యాపారం మూడు పువ్వుల ఆరు కాయలుగా సాగిస్తున్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### హాజరైన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ, టౌన్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్

**ఖమ్మం(ప్రతినిధి-విజయం న్యూస్)**

అణగారినవర్గాల హక్కులకోసం అలుపెరుగని పోరాటం చేసిన సామాజిక విప్లవయోధుడు స్వర్గీయ జగ్జీవన్ రామ్ అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం నగర అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ అన్నారు. భారత మాజీ ఉపప్రధాని,దళితబిడ్డ స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు బి యచ్ రబ్బాని, జిల్లా ఐఎన్టీయుసీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహీద్ హుస్సేన్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలిదు వెంకటేశ్వర్లు,లాకావత్ సైదులు నాయక్,పల్లెబోయిన భారతిచంద్రం,మద్ది వీరారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్, కళ్లెం వెంకటరెడ్డి, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి కుమార్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, నగర ఓబిసి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, భోజడ్ల సత్యనారాయణ,నూకారాపు వెంకటేశ్వేరరావు, కాళింగ కనకరాజు, దాసరి పూర్ణ చంద్, కొట్టెముక్కల నాగేశ్వరరావు, జహీర్, సాదే శంకర్, తూములూరి లక్ష్మినరసింహ రావు, గడ్డికొప్పుల ఆనందరావు, తలారి నాగభూషణం, శ్రీశైలం, కందుకూరి వెంకటనారాయణ, చింతపల్లి రామయ్య, రజీ,బండి నాగేశ్వరరావు, యడవల్లి నాగరాజు, జోనాబోయిన పాపయ్య, ఆలస్యం సూరయ్య, నాయకులు పాల్గొన్నారు.

# అన్నింటా తెలంగాణ పట్ల కేంద్రం వివక్షే

**మొదటి పేజీ తరువాయి..**

కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారని, అది చూసి ఆశ్చర్యపోయామని అన్నారు. దేశంలో ఎక్కడైనా కొత్తగా అణు విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారా? అని ప్రశ్నించడంతో పాటు దేశంలో అణు విద్యుత్ ఉత్పత్తి వివరాలు కోరగా, కేంద్రం స్పందించి, వివరాలు ఇచ్చిందని నామ పేర్కొన్నారు. దేశంలోని అణు విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి చేయబడుతున్న అణు విద్యుత్ దేశంలోని మొత్తం విద్యుత్‌లో ఎంత శాతమని నామ ప్రశ్నించారు. పరమాణు వనరుల నుంచి విద్యుత్ ఉత్పత్తిని మరింతగా పెంచాలని కేంద్రం చూస్తుందా? అని ప్రశ్నించారు. కొత్త కేంద్రాలకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు లిఖితపూర్వకంగా చెప్పిన కేంద్రం తెలంగాణ విషయంలో మళ్ళీ మొండిచేయి చూపించిందని నామ పేర్కొన్నారు. కొత్తగా గుజరాత్, కర్నాటక, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం తో పాటు పరిపాలన పరమైన ఆమోదం తెలిపి, ఆర్థిక వనరులు మంజూరు చేయడం కూడా జరిగిందని నామ పేర్కొన్నారు. ఆ రాష్ట్రాలన్నీ గుర్తున్న కేంద్రానికి తెలంగాణ ఎందుకు కనపడలేదని నామ ప్రశ్నించారు. ప్రస్థుతం ఉన్న వాటి సామర్థ్యాన్ని 2031 నాటికి 6780 మెగావాట్ల నుంచి 22480 మెగావాట్లకు పెంచేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పిన కేంద్రం తెలంగాణాను ఎందుకు విస్మరించిందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న కక్షపూరిత విధానాలను ప్రజలు జాగ్రత్తగా గమనిస్తూనే ఉన్నారని, రానున్న కాలంలో తగిన గుణపాఠం నేర్పడం ఖాయమని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాల్సిన కేంద్రం ఈ విధంగా వ్యత్యాసాలు చూపించడమేమిటని నామ పేర్కొన్నారు. కాగా 2021 -22లో అణు రియాక్టర్లు ద్వారా 47112 మిలియన్ల యూనిట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేశాయని, ఇది దేశంలో ఉత్పత్తి చేయబడిన విద్యుత్ లో 3.15 శాతముంటుందని కేంద్రం వెల్లడించిందని నామ నాగేశ్వరరావు తెలిపారు.



# కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమపాలన

**- చింతకాని మండలంలో గడప- గడపకు కాంగ్రెస్ పాదయాత్రను ప్రారంభించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని**

**(చింతకాని/ఖమ్మం-విజయంన్యూస్)**

కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమ పాలన వస్తుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్ర లో భాగంగా చింతకాని మండలంలోని పలు గ్రామాల్లో గడప- గడప ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమ్మ పౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. మొదటిగా రామ కృష్ణాపురం గ్రామంలో, గాంధీనగర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ తో కలిసి గడప - గడపకు కాంగ్రెస్ ప్రచారం చేస్తూ... రైతు డిక్లేషన్ వివరణ ఇచ్చారు. వారు మాట్లాడుతూ రైతు డిక్లరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, గ్యాస్ సిలిండర్లకు 500 రూపాయలు, ఏకకాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఏడాదికి రూ.15 వేలు భూమిలేని ఉపాధి కూలీలకు ప్రతి ఏడాదికి రూ.12 వేలు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రూ.2500 ధరణి పోర్టల్ రద్దు. ఇంటి నిర్మాణం కోసంరూ.5 లక్షలు, ఆరోగ్యశ్రీ కి రూ.5 లక్షల ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కావాలని ప్రజలు కోరుకుంటున్నారనీ, కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదలకు చేసిన అభివృద్ధి ఫలాలు, టిఆర్ఎస్ పార్టీ హాయంలో ప్రస్తుతం చేస్తున్న అవినీతి అరాచకాలను గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి ఎంపీటీసీ ఓర్స్ వీరభద్రం, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బందెల నాగార్జున, కిసాన్ సెల్ అధ్యక్షుడు కొప్పుల గోవిందరావు, బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, గాంధీనగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగూరి రమేష్,తిరుపతి గోవిందరావు , తూము అంజయ్య, కొర్లపాటి అంజయ్య, ఉసికల లక్ష్మి నారాయణ, గాదె రామారావు, తిరుపతి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కష్టపడేవారికి పదవులు రావడం ఖాయం



**- శరత్ గౌడ్, కొండా శ్రీనివాస్ రావును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు**

**(కూసుమంచి-విజయంన్యూస్)**

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని, పదవుల కోసం పనిచేసేవారికి పదవులు వాటంతట అవే దూరమవుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలిపారు. కూసుమంచి మండలం కేంద్రానికి చెందిన బెల్లంకొండ శరత్ గౌడ్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా నియమితులైన సందర్భంగా, అలాగే జీళ్లచెరువు గ్రామానికి చెందిన కొండా శ్రీనివాస్ రావు ఎస్సీసెల్ మండల అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా ఇద్దరికి కూసుమంచి మండల కేంద్రంలోని మిని గాంధీభవన్ లో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా వారిని మండల నాయకత్వం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో చిన్న పెద్ద తేడా లేదని, సినియర్లు, జూనియర్లు అనే బేదాలు ఉండవన్నారు. ఎవరైతే పార్టీ కోసం కష్టపడతారో, శ్రమిస్తారో వారికి పదవులు వాటంతట అవే నడుచుకుంటూ వస్తాయని అన్నారు. అతి చిన్నవయస్సులోనే రాష్ట్ర, మండల పదవులను పొందిన శరత్ గౌడ్, శ్రీనివాస్ రావులకు అభినందనలు తెలిపారు.

## బాబుజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

కూసుమంచి మండలకేంద్రంలోని సీనియర్ నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్ నివాసం(మిని గాంధీభవన్) వద్ద మాజీ కేంద్రమంత్రి బాబుజగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండల కార్యకర్తల ఆధ్వర్యలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్, మధిర ఇంచార్జ్ పి.అంజయ్య, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు బానోతు వినోద, బానోతు బొంగా నాయక్, ఎండీ. ఖలీమ్, మాదవ్ రెడ్డి, వనం మధుసూదన్, ఆలేటి రాంబాబు, సూర్యనారాయణ రెడ్డి, అంజిరెడ్డి, చిన్నం సంగయ్య, ,ఎన్ ఎస్ యూ ఐ మండల కన్వీనర్ బానోతు హరినాథ్, యువజన కాంగ్రెస్ పాలేరు ప్రధాన కార్యదర్శి బెల్లి శ్రీశైలం, బిక్షం నాయక్, కిరణ్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీ అసలు రంగు బయటపడింది

- పదవ తరగతి ప్రశ్నపత్రం లీకేజీ నిందితుడితో బండి సంజయ్ సహా బీజేపీ నేతలతో ప్రత్యక్ష సంబంధాలు.
- కేంద్ర ప్రభుత్వం డైరెక్షన్ లో ఇదంతా జరుగుతున్నాయి.
- తెలంగాణపై కేంద్రం కక్ష్య గట్టింది.
- ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలంగాణలో అలజడి సృష్టించాలని చూస్తోంది.

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రంపై కక్ష్య గట్టిన కేంద్రం ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వన్ని బదనాం చేయాలని చూస్తోందని దాన్ని సాగనివ్వమని ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ ద్వజమెత్తారు. ప్రశ్నాపత్రల లీకేజీల పై రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టి ఇల్లందు సర్కిల్ నందు శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతూ బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ కూడా తెలంగాణలో ఈ విధంగా పేపర్ లీకేజీలు ఘటనలు జరగలేదని, ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో తెలంగాణలో ఏదో ఒక అలజడి సృష్టించి, రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి చూస్తుంది బిజెపి చూస్తుందని ద్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర బీజేపీ నేతలు తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రశ్నాపత్రాల లికేజి అంశంపై ఆ పార్టీ సానుభూతిపరుల కుట్ర కోణంపై నిష్పక్షపాత దర్యాప్తు కొనసాగుతోందని, దోషులు ఎంతటి వారైనా ప్రభుత్వం వదిలే ప్రసక్తే లేదని అన్నారు. మొన్నటి వరకు కులాలు, మతాలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకున్న బిజెపి నేడు ప్రశ్నా పత్రాల లీకులు చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయలని చూస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, బుడిగం శ్రీనివాస్, రాపర్తి శరత్, కూరాకుల వల్లరాజు, కన్నం ప్రసన్న, దండా జ్యోతి రెడ్డి, మోతారపు శ్రావణిసుధాకర్, మదూరి ప్రసాద్, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, దాదే అమృతమ్మ, మందడపు లక్ష్మి, బిసి సెల్ ప్రెసిడెంట్ మేకల సుగుణ రావు, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ వాంకుడోత్ సురేష్ , కిషన్ నాయక్, మహిళా అధ్యక్షురాలు తన్నీరు శోభారాణి, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ తోగరు భాస్కర్, షకీన, తొట్టి కొమరయ్య, అబ్బాస్, తమ్మిశెట్టి పరుశురాం, కెసిఆర్ టవర్స్ రహీం, శివ, ఆరంపుల చిన్నం మల్లేశం, మోతే కుమార్, వీరభద్రం, నెమలి కిషోర్, వీరేందర్ గౌడ్, బోజెడ్ల రామ్మోహన్, బాలిని శ్రీనివాస్, చిలకల వెంకటనరసయ్య, మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**సత్తుపల్లి ఏప్రిల్ 5 (విజయం న్యూస్ ):**

తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ మంగళవారం అర్ధరాత్రి అరెస్టు చేసిన నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా సత్తుపల్లి బిజెపి నాయకులను పోలీస్ అధికారులు అదుపు లోకి తీసుకొని ముందస్తు చర్యల్లో భాగంగా పోలీస్ స్టేషన్కు తరలించారు. రెస్ట్ అయిన వారిలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి శ్రీ ఉడతనేని అప్పారావు, పట్టణ అధ్యక్షులు అచంట నాగ స్వామి, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, చెరుకుపల్లి ఎంపీటీసీ ఇరపా కృష్ణారావు, డిసిసిబి డైరెక్టర్ నారాయణ రెడ్డి, మైనార్టీ మోర్చా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రహమతుల్లా ఉన్నారు.



## అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ జాతర ప్రారంభం

**- మంగళ తోరణాలతో ఆలయ అలంకరణ**
**- ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ కమిటీ**
**- చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు వెల్లడి**

**తల్లాడ ఏప్రిల్ 05 (విజయం న్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామ ఇలవేల్పులు అంకమ్మ,మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మల జాతర ప్రతి ఏటా ఆలయ కమిటీ చైర్మన్ ప్రస్తుత తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు.అదే క్రమంలో ఈ సంవత్సరం కూడా ఏప్రిల్ 6,7,8,9 తేదీలలో ఐదు రోజులు పాటు బుధవారం నుండి ఆదివారం వరకు ఎంతో ఆధ్యాత్మికంగా ఆనందంగా జరిపేందుకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఈ ఐదు రోజులు కార్యక్రమాలలో భాగంగా భక్తుభారీ ఊరేగింపు కార్యక్రమ నిర్వహణ జరుగుతుందని భక్తులందరూ ఈ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని అమ్మవార్లకుపాకటాక్షాలకు పాత్రులు కావాలని చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు కోరారు.

## ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

**సత్తుపల్లి ఏప్రిల్ 5 (విజయం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలనే ఉద్దేశ్యంతో బీజేపీ క్షుద్ర రాజకీయ క్రీడకు తెరలేపుతు ప్రశ్నాపత్రాల లీకేజీలో అడ్డంగా దొరికి అరెస్టయి, విద్యార్థుల జీవితాలతో ఆడుకు ంటూ విద్యార్థులను, తల్లిదండ్రులను మనస్థాపానికి గురి చేస్తున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎంపి బండి సంజయ్?ను కఠినంగా శిక్షించాలని, అరాచకాలను ఖండిస్తూ, చర్యలను ప్రశ్నిస్తూ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపు మేరకు సత్తుపల్లిలోని అంబేద్కర్ సెంటర్లో బండి సంజయ్ దిష్టిబొ మ్మను దహనం చేసిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ , జిల్లా గ్రంధా లయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ మోనా ర్క్ రఫీ, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకమ్మరాజు, వార్డు కౌన్సిలర్లు అద్దంకి అనిల్, గుండా రఘు, మేకల నరసింహారావు భవాని, కంటి అప్పారావు నాగలక్ష్మి , క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి కృష్ణ, సత్తుపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిజెపి ఎన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్ పార్టీని ఏమి చేయలేరు..

**- ప్రశ్నాపత్రాలు లీకేజీ సూత్రధారి పాత్రధారి బండి సంజయ్ అన్న రేగా..**
**- యువత జీవితాలతో ఆడుకుంటున్న ది బిజెపి నాయకులు కారా అని ప్రశ్నించిన రేగా...**
**- కారకులు ఎవరైనా వదిలి పెట్టేది లేదంటున్న రేగా...**

**మణుగూరు ఏప్రిల్ 5 (విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెనుబాక నియోజకవర్గం లో మణుగూరులో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ మీట్ లో ప్రసంగించిన రేగా..తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలకు అందిస్తున్నఅభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేకనే కేసీఆర్ పై బీజేపీ ప్రభుత్వం నీచ రాజకీయం చేస్తుందని తెలంగాణ ప్రభుత్వ విప్, ,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు అన్నారు. బుధవారం మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జడ్పిటీసీ పోశం నరసింహారావు ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రేగా పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ను చూసి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బీజేపీ నీచమైన రాజకీయం చేస్తున్నారన్నారు. కేసీఆర్ను ఢీ:కొట్టే దమ్ము బీజేపీకి లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు రేగ కాంతారావు.. తెలంగాణలో నేడు అభివృద్ధి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయంటే దానికి కారణం కెసిఆర్ అన్నారు.రాష్ట్రంలో పేపర్ లీకేజీ జరుగుతుందంటే దానికి సూత్రధారి,పాత్రధారి బండి సంజయ్ అని కీలక వ్యాఖ్యలు చేశారు. యువతకు చదువును కూడా దూరం చేస్తున్నది బండి సంజయ్ కాదా ?అని ధ్వజమెత్తారు రేగా కాంతారావు.. విద్యార్థులను 6నెలలు చదువును పక్కన పెట్టి రాజకీయంలోకి రమ్మన్నది బండి సంజయ్ కాదా ?అని ప్రశ్నించారు.యువతను టార్గెట్ చేస్తున్నది వారి జీవితాలను నాశనం చేస్తున్నది ,బీజేపీ ప్రభుత్వం కాదా అని మండిపడ్డారు రేగా....పేపర్ లీకేజీ ప్రశాంత్ అనే వ్యక్తితో చేపించలేదా? అని ప్రశ్నించారు. ప్రశాంత్ అనే వ్యక్తితో 142 ఫోన్ కాల్స్ మాట్లాడారని కీలక వ్యాఖ్యలు చేశారు రేగా కాంతారావు.బండి సంజయ్ గుర్తు పెట్టుకో త్వరలో విద్యార్థులు నిన్ను బండకేసి కొట్టడం కాయమన్నారు.నేడు దేశంలో అరాచకం,దోపిడీ, నిరంకుశ పాలన నడుస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అరాచకం, దోపిడీ, నిరంకుశ పాలన తిప్పికొట్టాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ దేశ




రాజకీయంలోకి వస్తున్నారన్నారు.కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలనుంచి దేశ రాజకీయాల వరకు ఎదిగిన కేసీఆర్ ని చూసి సహించలేక బీజేపీ ప్రభుత్వం నీచ రాజకీయాలు చేస్తున్నారన్నారు రేగా...తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన బడ్జెట్ ను కూడా బీజేపీ రానివ్వకుండా చేస్తున్నదని కీలక వ్యాఖ్యలు చేశారు.గుజరాత్ రాష్ట్రం అంత మాయ,డొల్ల అని వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ జోలికి వస్తే సహించేది లేదని ఆయన బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కేసీఆర్ కోసం ఎంత దూరం అయిన రావడానికైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు,తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మీడియా సమావేశంలో పీఏసీఎస్ ఛైర్మెన్ కుర్రి నాగేశ్వరావు, టౌన్, పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, ముత్యం బాబు, నాయకులు యాదగిరి గౌడ్, బొలిశెట్టి నవీన్, అక్కినపల్లి సంజీవ రెడ్డి, కీసర శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆలస్యం విశ్వనాథం దశదిన కర్మ



**నివాళులర్పించిన మల్లు నందిని విక్రమార్క**

**(ఖమ్మం/చింతకాని-విజయంన్యూస్)**

మధిర నియోజకవర్గం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో టీవీ9 రిపోర్టర్ ఆలస్యం అప్పారావు పెద్ద నాన్న ఆలస్యం విశ్వనాధం ఇటీవలే మరణించగా, ఆయన దశదిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత, మధిర శాసన సభ్యులు మల్లు భట్టివిక్రమార్క, సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క కార్యక్రమానికి పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారితో పాటు మాజీ ఎమ్మెల్సీ టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, పెండ్ర అంజయ్య, భూక్యా రాంబాబు నాయక్ తదితులున్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు

(మొదటిపేజీ తరువాయి..)

కమిటీ ఆధ్వర్యంలో కార్యాలయాలను ముట్ట డించి విద్యార్థుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తే ప్రభుత్వం, పోలీసులను అడ్డం పెట్టుకొని ఆక్రమంగా కేసులు నమోదు చేయడంతో విదా ర్థి సంఘాల నాయకులను జైలుకు తరలించ డం దారుణమని అన్నారు. రాష్ట్రంలో టీఎస్పీ ఎస్సీ నిర్వాకం వల్ల 30 లక్షల మంది విద్యా ర్థులు మానసిక వేదనకు గురవుతున్నారని, కారకులను కఠినంగా శిక్షించాలని, పకడ్బం దీగా నిర్వహించాసిన పదవ తరగతి ప్రశ్నా పత్రాలు కూడా లీకేజీ కావడం రాష్ట్ర ప్రభుత్వ దౌర్భాగ్య పరిస్థితికి నిదర్శనం అని వెంటనే లీకేజీలపై సమగ్ర విచారణ జరిపించి ఆందోళ నకారులను విడుదల చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి హాఎ జుద్దిన్, పి.అంజయ్య, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ శరత్, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు బానోతు వినోద, ఈశ్వరమా దారం సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, ఎన్ ఎస్యూఐ మండల కన్వీనర్ బానోతు హరి నాథ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, యువజన కాంగ్రెస్ పాలేరు ప్రధాన కార్యదర్శి బెల్లి శ్రీశైలం, బిక్షం నాయక్, బానోతు బొంగా నాయక్, ఎండీ. ఖలీమ్, మా దవ్ రెడ్డి, మధుసూదన్, ఆలేటి రాంబా బు, అంజిరెడ్డి, సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

**ఏన్కూర్, ఏప్రిల్ 5 (విజయం న్యూస్)**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను బుధవారం ఏన్కూరు ప్రధాన సెంటర్ లో మండల బి.ఆర్.ఎస్ నాయకులు దగ్ధం చేశారు. ప్రశ్న పత్రాలను లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం మాడుతున్న బండి సంజయ్ ను కఠినంగా శిక్షించాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపూడి సీతారాములు, ఏఎంసీ మాజీ చైర్మన్ లాలూ నాయక్, మైసారావు, శ్రీకాంత్, సత్యనారాయణ, వినోద్ కుమార్, ధర్మానాయక్, వెంకటప్పయ్య, సబ స్టిన్, హనుమంత రెడ్డి, సాయి, వెంకటేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల గొంతుక జగ్జీవన్ రామ్



## సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య

**సత్తుపల్లి ఏప్రిల్ 5 (విజయం న్యూస్):**

బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని లాల్ బహదూర్ స్టేడియం నిర్వహించిన వేడుకల్లో మంత్రులు కొప్పుల ఈశ్వర్, మహమ్మద్ అలీ, చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ , జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ను తో కలిసి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్గా ,30 ఏళ్లపాటు కేంద్రమంత్రిగా దేశానికి ఉప ప్రధానిగా ఎన్నో పదవులు నిర్వహించి పలు వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అని ,దళితుల- వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన జగజ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని , ఆయన చూపిన బాటలో నేటి యువత ముందుకు సాగాలని సూచించారు.



**సత్తుపల్లి ఏప్రిల్ 5 (విజయం న్యూస్):**

డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 116 జయంతి సందర్భంగా సత్తుపల్లి గుడిపాడు రోడ్డులోని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ తన క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఉదయం జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మానవతారాయ్ మాట్లాడుతూ, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కౌన్సిల్ సెక్రెటరీ రావి నాగేశ్వరరావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, సత్తుపల్లి మాజీ ఎంపిటీసి ఐ.కృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంభంపాటి కాంతారావు,పసల ఏడుకొండలు,బచ్చు వెంకటేశ్వరరావు,జెఏసి ఛైర్మన్ ఉమామహేశ్వరా చారి,కొమ్మెపల్లి ఖలీల్,కొమ్మెపల్లి బాజీ, మోరుబోయిన ప్రసాద్ యాదవ్,ముద్దు,డొక్క లచ్చయ్య,రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు....



**సత్తుపల్లి ఏప్రిల్ 5 (విజయం న్యూస్):**

సత్తుపల్లిలో మెమోరియల్ వెల్ఫేర్ సర్వీసు సొసైటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు సింగపోగు పుల్లారావు అధ్యక్షత నిర్వహించిన సమావేశం పలువురు ముఖ్యమైన వారు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ విద్యార్థి దశ నుండి ఎదుర్కొన్నటువంటి వివక్షతను వివరించారు,స్వతంత్ర సమరయోధులుగా చేసిన పోరాటాలను, సంఘ సంస్కర్త గా చేసిన సేవలను, రాజకీయ నాయకులుగా జగ్జీవన్ రామ్ పోరాటాలను విడమర్చి చెప్పారు వారి అడుగుజాడలలో భావి భారత పౌరులు పయనించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజేఆర్ కమిటీ ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ జగన్నాధం, మాట్లాడుతూ, బీజేఆర్ కమిటీ కార్యకలాపాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజేఆర్ కమిటీ గౌరవ అధ్యక్షులు తాటికొండ పురుషోత్తం ట్రెజరర్ ఇనుపనూరి నాగేశ్వరరావు, కార్యదర్శులు బుచ్చయ్య నూతక్కి నవ కుమార్, కిన్నెర వెంకటేశ్వరరావు, కోటమర్తి వెంకటేశ్వరరావు, వింజమూరు ప్రభాకర్, కోలికపోగు శ్రీనివాసరావు, రత్న సుశీల రాణి ,పార్వతి మనోహర్, ఇడుపులపాటి వెంకటేశ్వరరావు, ఐ శ్రీను, నల్లంటే నరసయ్య, గర్నపూడి వెంకటేశ్వరరావు, టీఎన్జీవో డివిజన్ నాయకులు విజయ ప్రకాష్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంధాలయ అధ్యక్షులు కొత్తూరు ఉమా మహేశ్వర రావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, మున్సిపాలిటీ కౌన్సిలర్ రఘు, అద్దంకి అనిల్, నడ్డి ఆనందరావు, మేకల భవాని, సిపిఎం పార్టీ పాండు, సిపిఐ పార్టీ యోబు పి పి మహేంద్ర, బీజేఆర్ కమిటీ అడ్వైజర్ ఆడమ్స్ , ఇనుపనూరి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకుల రామారావు, ఎమ్మార్పీఎస్ , కె.వి.పి.ఎస్ ,బీయస్ పీ ,నాయకులు బీసీ నాయకులు చిత్తలూరు ప్రసాద్ పలు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**తల్లాడ ఏప్రిల్ 05 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా అధ్యక్షులు రెంటాల నారాయణ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కందుల నారాయణ రావు అధ్యక్షతన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఉపాధ్యక్షులు పణితి రమేష్ బాబు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం నారాయణ మాట్లడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాలం పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగజ్జీవన్ రామ్ అని అన్నారు. తన సుదర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని,వారు చేసిన సేవలు మహొాన్నతమైనవని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు కిరణ్ కుమార్ గొల్లమందల పద్మ ,వెంకటేశ్వర్లు, రాజాబాబు, కృష్ణమూర్తి, నారాయణ రావు, వెంకటేష్, నాగలక్ష్మి, పున్నారావు, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

**తల్లాడ ఏప్రిల్ 05 (విజయం న్యూస్)**

టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ మంత్రివర్యులు స్తంభాన్ని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు తల్లాడలో మండల



కాంగ్రెస్ అధ్యక్షులు అయిన కాపా సుధాకర్ అధ్యక్షతన స్వతంత్ర సమరయోధుడు భారత తొలి ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్,కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, తల్లాడ టౌన్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్ల వెంకటేశ్వర్లు,గొల్లగూడెం మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు వెంకట రామయ్య పులి నాగేశ్వరరావు భూక్య అంజయ్య షేక్ జమాల్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



**తల్లాడ ఏప్రిల్ 05 (విజయం న్యూస్)**

బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి కార్యక్రమం తల్లాడలో దారెల్లి వెంకటేశ్వర రావు ఆద్వర్యంలో నిర్వహించారు.అట్టి కార్యక్రమానికి సభాద్యక్షత ఇసినేపల్లి అశోక్ మాదిగ వహించగా ముఖ్య అతిధిగా తల్లాడ ఎస్సై పోగుల సురేష్,వైద్యాధికారి మనోహర్ నీలిమా లు విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు. అనంతరం ఎస్సై సురేష్ మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ జీవితం ఆదర్శవంతమైనదని ఆయన అప్పటి సామాజిక కట్టుబాట్లకు వ్యతిరేకంగా పోరాడుతూనే దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీతో పాటు జైలు జీవితం అనుభవించారని,అత్యధిక సంవత్సరాలు పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సృష్టించాడని కొనియాడారు.పోరాటమైన రాజకీయమైన చదువు ద్వారానే సాద్యమని కష్టతరమైన గణితం మరియు సంస్కృతం లో నూటికి నూరుశాతం మార్కులు సాధించిన పట్టుదల మనిషని నేటి యువత ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తే దేనినైనా సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూకర ప్రసాద్, మేకల ప్రసాద్, పుల్లయ్య, అద్దంకి వెంకటేశ్వర్లు, జమలయ్య, వీరయ్య, ప్రవీణ్, మైసయ్య, ఎక్కిరాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



**మణుగూరు ఏప్రిల్ 5 (విజయం న్యూస్)**

### బాబు జగ్గీవన్ రామ్ జయంతి వేడుకలలో పాల్గొన్న, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ....

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో గల మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పాల్గొని , బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం ఆదర్శ నేత బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు, తరతరాలుగా సామాజిక ఆర్థిక వివక్షకు గురవుతున్న దళిత సమృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఎంతో పాటు పడుతున్నారని తెలిపారు, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయులు ఆశయాల సాధనగా దిశగా దళిత బంధు వంటి పథకాలను అమలు చేస్తున్నది అన్నారు, తద్వారా సామాజిక ఆర్థిక రంగాలలో ఆత్మ గౌరవాన్ని అత్యున్నతంగా నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని తెలిపారు.



**ఏన్కూరు, ఏప్రిల్ 5 (విజయం న్యూస్)**

మండల బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఏన్కూర్ లో స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, పూర్ణకంటి మైసరావు, లాలు నాయక్, బాలాజీ, శ్రీకాంత్, ప్రసాద్, చాంద్ పాషా, సుధాకర్, రామ, చందూలాల్, సత్యనారాయణ, వినోద్, వెంకటప్పయ్య, సాయి, హనుమంత్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా టి.డి.పి పార్లమెంట్ కార్యదర్శి కేతినేని హరిశ్చంద్ర ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్లో గల బాబు జగజీవన్ రాం 116 జయంతి ఘనంగా నిర్వహించిరు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు గోపి రవి, ఎస్సీ సెల్ జిల్లా పార్టీ నాయకులు బైరు అప్పారావు, బీసీ సెల్ నాయకులు వినోద్ నాయక్, బోడెపుడి రవి, నాగండ్ల లక్ష్మణ్, కన్నీటి పృథ్వి, కాంపాటి విజయ్, కూచిపూడి జై, పెరుమాళ్ళు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రిపోర్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏసీపీ, ఎస్సై

**తల్లాడ ఏప్రిల్ 05 (విజయం న్యూస్)**

వైరా మండల రిపోర్టర్ గా పనిచేస్తున్న షాకీర్ కు వైరా ఏసిపి రెహమాన్, ఎస్సై వీరప్రసాద్ స్వీట్స్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరి ంత మంచి స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. బుధ వారం ఎసిపి, ఎస్సైని రిపోర్టర్ షాకీర్ మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు సీతారాములు, విజయ్, కృష్ణ పాల్గొన్నారు.


